


www.manavaarthamirror.com

మన **వార్త మిర్రర్**

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 108 — రంగారెడ్డి — సోమవారం 14 సెప్టెంబర్ 2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వేల:4/రూ



## ఆత్మాభిమానానికి ప్రతిరూపం

# ఆర్య వైశ్యులు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి , వార్తా మిర్రర్, సెప్టెంబర్ 13:** ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం అధిక ంగా ఉన్నవాళ్లు అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆది వారం ఉప్పల్ బగాయతులో ఆర్యవైశ్య ఆత్మగౌరవం భవన నిర్మాణ సముదా యానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్యవై శ్యుల్లో చాలా మంది పేదలున్నప్పటికీ ఆత్మగౌరవం కోసం పేదలుగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఇష్టపడరని అన్నారు. కష్టాలు, బాధలు ఉన్నా సమాజంలో గౌరవం కోసం జీవించేవాళ్లు ఆర్యవైశ్యులు అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసిం చారు.తాను ఎప్పుడూ ఆర్యవైశ్యుల శ్రేయోభిలాషినే అని స్పష్టం చేశారు. గ్రామం లో ఎంత పేదవాడు పోయినా కనీసం తినడానికి అప్పు ఇచ్చే వాళ్లు ఆర్య వైశ్య సోదరులు అని,గ్రామంలో ఏ శుభకార్యం ఉన్నా మొదట గుర్తుకు వచ్చేది ఆర్యవైశ్య సోదరులే అని స్పష్టం చేశారు .ప్రపంచంలో ఉన్నవి రెండే వృత్తులు అవి వ్యవసాయం, వ్యాపారం.మాజీ ముఖ్యమంత్రులు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, వైఎస్‌లు గల్లాపెట్టె నిర్వహణ బాధ్యతను కొనిజేటి రోశయ్య కే అప్పగించారని అన్నారు.జూన్ 2, 2014న తెలంగాణ ఏర్పాటు అయిన నాడు 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ఏర్పడిందంటే కారణం ఆనాటి ఆర్థిక మంత్రి రోశ య్య.రోశయ్యకు అవకాశం, గౌరవం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.శాసనమండలిలో దూకుడుగా నేను మాట్లాడితే రోశయ్య నన్ను పిలిచి ఆవేశం తగ్గించుకుని అనుభవంతో ముందుకు వెళ్తే పైకి వస్తామని,



ఉజ్వల భవిష్యత్తు ఉందని తను ఆశీర్వదించిన మొట్టమొదటి వ్యక్తి కొణిజేటి రోశయ్య అని సీఎం గుర్తు చేశారు.

## చంద్రబాబుతో నడ్డా భేటీ

- సీఎం నివాసంలో మర్యాదపూర్వక సమావేశం
- అభివృద్ధి ప్రాజెక్టుల వేగవంతంపై చర్చ
- వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంపై సమాలోచనలు



## బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

- జనాభా ప్రాతిపదికన అవకాశాలు ఇవ్వాలని డిమాండ్
- ఖాళీ మంత్రి, ఎమ్మెల్సీ పదవులు బీసీలకే కేటాయించాలని విజ్ఞప్తి
- కులగణనకు ముందు యూనిక్ కోడ్ విధానం అమలు చేయాలని సూచన



### ఆదిలాబాద్ విమానాశ్రయానికి

## గ్రీన్ సిగ్నల్

- ప్రాజెక్టు పనులు వేగవంతం: కిషన్ రెడ్డి
- రక్షణ శాఖ పూర్తి సహకారం అందిస్తోందని వెల్లడి
- అదనంగా 1,500 ఎకరాల భూసేకరణకు చర్యలు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12. ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల స్వప్న మైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులు వేగవంతమయ్యా యని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మం త్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. వాణిజ్య, వ్యూహాత్మక పరంగా కీలకమైన ఈ ప్రాజెక్టు పురోగతిపై శనివారం ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో సమావేశమై చర్చించినటు





### నిమ్స్‌లో చిన్నారుల గుండె శస్త్రచికిత్సల విజయం



### ముఖ్యమంత్రికి మట్టి వినాయకుడి బహూకరణ

- అసెంబ్లీలో మట్టి వినాయకుడిని అందించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- పర్యావరణహిత వినాయకుల వినియోగంపై అవగాహన

### డిజిటల్ ఆరోగ్య విప్లవానికి శ్రీకారం

- జనవరి 1 నుంచి ఆరోగ్య రికార్డుల పూర్తి డిజిటలీకరణ
- రూ.249 కోట్లతో వైద్య ప్రాజెక్టుల ప్రారంభం
- అమరావతి క్వాంటం బయో వ్యాలీకి జాతీయ ప్రాజెక్టు హోదా కోరిన సీఎం



## మలేషియా ప్రధాని అన్వర్‌తో మోదీ భేటీ

- సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు
- సెమీకండక్టర్లు, స్వచ్ఛ ఇంధన రంగాల్లో సహకారానికి ప్రాధాన్యం
- రక్షణ, పెట్టుబడుల బలోపేతంపై సమాలోచనలు



న్యూఢిల్లీ, న్యూస్, సెప్టెంబర్ 12. భారత ప్రధాని నరేంద్ర మోదీ మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో సమావేశమై ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై చర్చించారు. ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించడంతో పాటు పరస్పర ప్రయోజనకర రంగాల్లో సహకారాన్ని పెంపొందించడంపై ఇరు నేతలు విస్తృతంగా అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ భేటీ భారత్-మలేషియా సంబంధాలకు కొత్త ఊపునిచ్చే అవకాశంగా

### యంగ్ ఇండియా

## పోలీస్ స్కూల్‌కు కొత్త భవనం

- తొలి విద్యా భవన నిర్మాణానికి శంకుస్థాపన
- వచ్చే విద్యా సంవత్సరానికి 750 మంది విద్యార్థుల లక్ష్యం
- పోలీసు కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే ధ్యేయం



# ఆత్మాభిమానానికి ప్రతిరూపం ఆర్య వైశ్యులు

## - రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి , వార్తా మిర్రర్, సెప్టెంబర్ 13:** ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం అధికంగా ఉన్నవాళ్లు అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ బగాయతులో ఆర్య వైశ్య ఆత్మగౌరవం భవన నిర్మాణ సముదాయానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ ర్యవైశ్యుల్లో చాలా మంది పేదలున్నప్పటికీ ఆత్మగౌరవం కోసం పేదలుగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఇష్టపడరని అ న్నారు.కష్టాలు, బాధలు ఉన్నా సమాజంలో గౌరవం కోసం జీవించేవాళ్లు ఆర్యవైశ్యులు అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశం సించారు.తాను ఎప్పుడూ ఆర్యవైశ్యుల శ్రేయోభిలాషినే అని స్పష్టం చేశారు.గ్రామంలో ఎంత పేదవాడు పోయినా కనీ సం తినడానికి అప్పు ఇచ్చే వాళ్లు ఆర్యవైశ్య సోదరులు అని,గ్రామంలో ఏ శుభకార్యం ఉన్నా మొదట గుర్తుకు వచ్చేది ఆర్యవైశ్య సోదరులే అని స్పష్టం చేశారు.ప్రపంచంలో ఉన్నవి రెండే వృత్తులు అవి వ్యవసాయం, వ్యాపారం.మాజీ ముఖ్యమంత్రులు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, వైఎస్‌లు గల్లాపెట్టె నిర్వహణ బాధ్యతను కొనిజేటి రోశయ్య కే అప ్పగించారని అన్నారు.జూన్ 2, 2014న తెలంగాణ ఏర్పాటు అయిన నాడు 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ఏర్పడిందంటే కారణం ఆనాటి ఆర్థిక మంత్రి రోశయ్య. రోశయ్యకు అవకాశం, గౌరవం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. శాసనమండలిలో దూకుడుగా నేను మాట్లాడితే రోశయ్య నన్ను పిలిచి ఆవేశం తగ్గించుకుని అనుభవంతో ముందుకు వెళ్తే పైకి వస్తామని, ఉజ్వల భవిష్యత్తు ఉందని తను ఆశీం ్వదించిన మొట్టమొదటి వ్యక్తి కొణిజేటి రోశయ్య అని సీఎం గుర్తు చేశారు.

**నన్ను ముందు గుర్తించింది రోశయ్య..**

రోశయ్య విమర్శించే వారు కాదు, తిట్టే వారు కాదు. రోశ య్య చురకలు వేసేవారు.రాష్ట్రం విడిపోయినా రోశయ్య గౌరవాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో హైదరాబాద్ నడిబొడ్డున ఆయన విగ్రహం ఏర్పాటు చేశాం అని స్పష్టం చేశారు.రోశయ్య విగ్రహం ఏర్పాటు పైన కొంతమంది విమర్శలు చేశారు.నాలుగు దశాబ్దాల క్రితమే నేను హైదరా బాద్‌కు వచ్చాను.మంచైనా, చెడైనా నాది ఇక హైదరాబాద్ అని రోశయ్య అన్న మాటలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తుతించారు.ఆయన మాటలను గౌరవి ంచి విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాం.ఆర్యవైశ్ యులను వివిధ ప్రాంతాల్లో రకరకాల పేర్లతో పిలుస్తారు.ప్రపంచ స్థాయి నాయకుడు ఒకే ఒక్కరు మహాత్మా గాంధీ.ప్రపంచంలో ఏ దేశం పోయినా మహాత్మా గాంధీ గొప్పతనం తెలియని వారు ఉండరు.భారతదేశం నుంచి ప్రపంచస్థాయి నాయకుడిగా ఎదిగిన ఆర్యవైశ్య బిడ్డ మహాత్మా గాంధీ.ప్రపంచస్థాయి నేతగా గుర్తింపు తెచ్చుకున్న మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడం గర్వకారణం.అనేక మంది ఆర్యవైశ్య ప్రముఖులు కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారు.పొట్టి శ్రీరాములు పోరాటం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది.దేశ సమగ్రత కోసం మహాత్మాగాంధీ ప్రాణాలు ఇస్తే, పొట్టి శ్రీరాములు ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించారు.

**ఆర్యవైశ్యులకు రావాల్సిన గుర్తింపు రాలేదు.**

ఆర్యవైశ్యుల పట్ల మా ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది.పేదల ఆర్యవైశ్య బిడ్డలకు ఆత్మగౌరవ భవనం సంపూ ర్ణంగా ఉపయోగపడాలి.రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణం కోసం ఆర్థిక సహాయం కూడా అందిస్తుంది.నేను మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తా.కలిసి ఉంటేనే మీకు బలం.



సమైక్యంగా ఒక్కతాటిపై నడిస్తే అందరూ గౌరవిస్తారని పరో క్షంగా చురకలనిటించారు.ఆర్యవైశ్యులకు ఒక కార్పొరే షన్ పదవి ఇచ్చాం.కొడంగల్‌లో ఒక మున్సిపాలిటీలో ఆర్యవైశ్య కులానికి చైర్మన్ పదవి ఇచ్చాం .రాజకీయాల్లో మీ వాటా మీరు తీసుకోవాలి.. కలిసి కట్టుగా ఉన్నప్పుడు ఇది సాధ్యమౌ తుంది.ఆర్యవైశ్యులకు ముందు చూపు, జాగ్రత్త





వాళ్ల డీఎన్ఏలోనే ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష కార్యదర్శులు బిల్దే రమేష్ గుప్తా, బచ్చు నగేష్ గుప్తా, రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఆర్యవైశ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా నూతన హడక్ కమిటి నియామకం

## - జిల్లా కన్వీనర్ గా బల్గురి యాదగిరి సగర



**రంగారెడ్డి మన వార్త మిర్రర్ ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా సగర సంఘం హడక్ కమిటీ కన్వీనర్ గా బల్గురి యాదగిరి సగర నియమితులయ్యారు. రంగారెడ్డి జిల్లా సగర సంఘం ముఖ్యులతో అత్యవసర సమావేశం ఆదివారం మహేశ్వరంలో జరిగింది. ఈ సమావేశానికితెలంగాణ సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర హాజరయ్యారు. అర్బన్ రంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న ప్రాంతీయ సంఘాలు గ్రేటర్ హైదరాబాద్ సంఘంలో విలీనమైన కారణంగా జిల్లా కమిటీ రద్దు అవడం జరిగింది. కావున గతంలో రంగారెడ్డి జిల్లా అద్యక్షులు మర్క సతీష్ సగర, ప్రధాన కార్యదర్శి చిలుక శ్రీకాంత్ సగర, కోశాధికారి నారాయణ సగర గార్లు వారి బాధ్యతల నుండి వైదొలిగారు. రంగారెడ్డి జిల్లా సంఘం భవిష్యత్తు కార్యాచరణకు అనుకూలంగా నూతన కమిటీ ఏర్పాటుచేసేవరకు జిల్లా హడక్ కమిటి ని నియమించడం జరిగింది. ఈ కమిటీ కన్వీనర్ గా బేగంపేట గ్రామ వాస్తవ్యులు బల్గురి యాదగిరి సగర, కో-కన్వినర్ గా ఇబ్రహీంపట్నం వాస్తవ్యులు సూరంపల్లి కాళిదాస్ సగర, మరియు పెద్దమంగళారం వాస్తవ్యులు చింతల బాలు సగర నియమితులైనారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సాగర్, గ్రేటర్ హైదరాబాద్ కోశాధికారి మర్క సతీష్ సాగర్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చింతల నవీన్ సగర, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శ్రీకాంత్ సగర, బల్గురి జంగయ్య సగర, పెండ్యాల చంద్రయ్య సగర, పెండ్యం బిక్షపతి సగర, రాసాల నర్సింలు సగర, సంగిశెట్టి లింగస్వామి సగర, సూరంపల్లి శాంతయ్య సగర, ఆవుల బీచుపల్లి సగర, ఖానాపురం రాజు సగర, కోడూరు వాసు సగర, కోడూరు భాను సగర తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతియే.. ప్రకృతి గణపతిగా పూజించుకోవాలి



## - సహస్ర వేదిక్ సేవా సమితి
## - కళ్లెం విజయ రెడ్డి సహకారంతో 216 మట్టి గణపతుల అందజేత.!
## -11 సంవత్సరాలుగా సంస్థాన్ గ్రామ భక్తులకు మట్టి గణపతుల పంపిణీ.!

**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర దేవస్థానం ప్రాంగణంలో సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకొని గ్రామస్తులు మరియు భక్తులకు దాత కళ్లెం విజయ్ రెడ్డి సహకారం తో 216 ప్రతిమలను పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధి కోగూరి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా భక్తులకు మన ఊరిలో వీటిని పంపిణీ చేస్తున్నామని ,మట్టి గణపతి యే ప్రకృతి గణపతి గా పూజించుకోవాలని దీనివలన సనాతన సంస్కృతి మరియు పర్యావరణ పరిరక్షణ ముందు తరాలకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాం అని తెలిపారు ,ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు కూడా బాల గణేష లను ఇవ్వడం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కల్లెట్ల అరుణ్ సాగర్, ఏలే వెంకటేష్, విడం వినోద్, నర్సింగ్ కిషోర్, ఏలే సుభాష్, రాజు, భాను,గంగాపురం సాయి గౌడ్, మొగుదాల ప్రదీప్ ,పాలెం వెంకటేష్ మహేందర్ ,భూమిక హరినాథ్,ఉదయ కిరణ్ పాలకూర్ల శ్రీనివాస్ గౌడ్, మేకని యాదగిరి, వీరమల్ల ఓంకార్, గట్టు జగన్నాథం,బద్దుల మురళి యాదవ్, ఇదుకుళ్ళ సురక్షితం ,బాలగోని యాదయ్య,నిరపం, మధు చారి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల పంపిణీతో ఆకట్టుకున్న లార్డ్స్ జాయ్ విద్యార్థులు



**బాలాపూర్, మన వార్త మిర్రర్** పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ లార్డ్స్ జాయ్ హై స్కూల్ ఆధ్వర్యంలో ఆర్.ఎన్. రెడ్డి ప్రాంతంలో మట్టి వినా యకుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు నిర్వహించిన పర్యావరణహిత వినాయకుల ర్యాలీలో చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్ కుమార్ పాల్గొన్నారు. ర్యాలీలో విద్యార్థులతో కలిసి చైర్మన్ సిద్ధాల బీరప్ప ప్రజలకు మట్టి వినాయకులను స్వయ ంగా పంపిణీ చేశారు.ప్రకృతికి హాని కలిగించని మట్టి వినాయకులను పూజిం చాలని ప్రజలకు విద్యార్థులు అవగాహన కల్పించారు. విద్యార్థులను ఇటువంటి సామాజిక, పర్యావరణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడంలో ప్రిన్సిపల్ బలం శివనీలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు."మట్టి వినాయకుడు -- పర్యావరణ పరిరక్షణకు మన వంతు బాధ్యత" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజలను ఆకట్టుకుంది.

## సీఎం సహాయ నిధి నుండి చిన్నారి చికిత్స కోసం 60 వేలు ఎల్ ఓ సి అందజేసిన ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇన్చార్జి మధుయాష్కి గౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాల వెంకట్ రెడ్డి



**ఎల్బీనగర్,13 సెప్టెంబర్:** ఎల్బీనగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న గుర్రం అనూష అనారోగ్య కారణంతో చింతలకుంట లోని రెయిన్బో హాస్పిటల్ చికిత్స కోసం అడ్మిట్ అయింది. వైద్య వైద్య ఖర్చులు అధిక మొత్తం కావడంతో సీఎం సహాయ నిధి నుండి సహాయం అందించాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా కాంగ్రె స్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాల వెంకటరెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధుయాస్కి గౌడ్ ని కోరారు. వెంటనే స్పందించిన మధుయాష్కి గౌడ్ సీఎం సహాయ నిధి నుండి 60 వేల రూపాయల ఎల్ఓసిని ఆదివారం ఎల్బీనగర్ లోని తన క్యాంపు కార్యాల యంలో చిన్నారి గుర్రం అనూష తో పాటు తల్లిదండ్రులకు అందజేశారు. తనకు సహకరించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాల వెంకట్ రెడ్డి, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మదియాస్ కి గౌడులకు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా కబడ్డీ జట్ల ఎంపికలు



**కల్వకుర్తి సెప్టెంబర్ 13 వార్త మిర్రర్ ప్రతినిధి:-** ఊర్కొండ మండల కేంద్రంలో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలురు, బాలికలు, సబ్‌జూనియర్ బాలికల జిల్లా కబడ్డీ జట్ల ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ మంజుల శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరై ఎంపికలను ప్రారంభించారు.జిల్లాలోని 20 మండలాల నుంచి సుమారు 300 మందికి పైగా క్రీడాకారులు ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. ఎంపికైన జూనియర్ బాలురు, సబ్‌జూనియర్ బాలికలు ఈ నెల 26 నుంచి 29 వరకు సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా తరపున పాల్గొంటారు.అలాగే జూనియర్ బాలికల జట్టు వచ్చే నెల 10 నుంచి 13 వరకు ఖమ్మం జిల్లా అశ్వారావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటుందని ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మేకల శ్రీనివాసులు, రమేష్, డాక్టర్ క్యా మోహన్, ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి, భారతి, గణేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## క్రీడారంగంలో విశేష సేవలకు క్రీడ "గురురత్న అవార్డు" అందుకున్న - మచ్చేందర్ ముదిరాజ్

**-అవార్డును అందించిన తస్మా టీం శివరాత్రి యాదగిరి- గంధం రాములు**

**-విద్యార్థుల కష్టం, సహకారానికి నాకు దక్కిన గౌరవం- మచ్చేందర్ ముదిరాజ్**



**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** సి ఎం ఎస్ స్కేటింగ్ అకాడమీ ఎన్ ఐ ఎస్ కోచ్ కి అరుదైన గౌరవం క్రీడ రంగంలో విశేష సేవలు అందించినందుకు గాను మచ్చేందర్ ముదిరాజ్ కు "క్రీడా గురురత్న" అవార్డు ప్రధానం. అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రైవేట్ వ్యాయామ ఉద్యోగుల సంస్థ గంధం రాములు, తస్మా టీం శివరాత్రి యాదగిరి హాజరై అవార్డును అందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఎన్ ఐ ఎస్ కోచ్ మచ్చేందర్ స్కేటింగ్ అకాడమీ ద్వారా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. అంతేకాకుండా కరాటే, జూడో , విభాగంలో కూడా అత్యధిక మెడల్స్ సాధించేలా క్రీడాకారులను తయారు చేయడం జరిగింది. రాష్ట్ర జాతీయ స్థాయిలో అత్యధిక పథకాలు, ఛాంపియన్షిప్ టైటిల్ సాధించి తెలంగాణ ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటినందుకుగాను ఈ టాలెంట్ గుర్తించి క్రీడా గురు రత్న అవార్డును అందిస్తున్నామని తెలిపారు.అవార్డు గ్రహీత మచ్చేందర్ ముదిరాజ్ మాట్లాడుతూఈ అవార్డు నా ఒక్కడిది కాదు... నా విద్యార్థుల కష్టానికి, తల్లిదండ్రుల సహకారానికి దక్కిన అరుదైన గౌరవమని నన్ను గుర్తించి అవార్డు ఇచ్చిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ,వారి తల్లిదండ్రులు, అకాడమీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## శక్తి నగర్ లో మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేసిన సంక్షేమ సంఘం అధ్యక్షులు అబ్బనగోని అజయ్ యాదవ్



**ఎల్బీనగర్,13 సెప్టెంబర్ :** వనస్థలిపురం శక్తి నగర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అబ్బనగోని అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు మద్ది యాదగిరి రెడ్డి, నాయిని రామ్ రెడ్డి పాశం సుభాష్ రెడ్డి, మామిళ్ళ రవీందర్ రెడ్డి,వెంకటేశ్వర్లు గుప్తా,రాములు గుప్తా, రాములు, మహిళా ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**సికింద్రాబాద్, వార్త మిర్రర్, సెప్టెంబర్ 13:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తిక చంద్రారెడ్డి ఆధ్వర్యంలో తార్నాక చౌరస్తాలోని గణపతి ఆలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డితో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ కార్తిక చంద్రారెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు.సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణహితంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడుకోవచ్చన్నారు. భక్తి, సంప్రదాయాలతో పాటు ప్రకృతి పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై ప్రజల్లో



అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మట్టి వినాయక విగ్రహాలను స్వీకరించారు.కార్యక్రమంలో వేణు యాదవ్, శివారెడ్డి, తార్నాక డివిజన్ అధ్యక్షుడు కరుణాకర్ సుబ్బారావు, రామ్ వర్మ, ఆర్ఎస్ఎస్ గోపాల్, శ్రీనివాస్, సంపత్, వీరన్న, భూపాల్ రెడ్డి, శివారెడ్డి, దేవ, రాధాకృష్ణ, టెంపుల్ సాయి, కృష్ణ, చరణ్, సత్యారెడ్డి, రాజేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల హక్కుల పరిరక్షణకు బీఆర్ఎస్ శ్రేణులు కృషి చేయాలి



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 13:** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు కొనసాగించేలా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ ఉపసభాపతి తీగుళ్ల పద్మారావు గౌడ్ సూచించారు.సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు, మాజీ కార్పొరేటర్లు, బూత్ కమిటీల ప్రతినిధులు, పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లకు ఆయన ఈ మేరకు పిలుపునిచ్చారు. ఆదివారం ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అధికారులు నోటీసుల జారీ, సవరణలకు సంబంధించి సంజాయిషీల స్వీకరణ, కొత్త ఓటర్ల పేర్ల నమోదు వంటి ప్రక్రియలను చేపట్టనున్నట్లు తెలిపారు.నియోజకవర్గంలోని ఆయా పోలింగ్ బూత్‌లలో ఈ ప్రక్రియ సజావుగా జరిగేలా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని పద్మారావు గౌడ్ కోరారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడడంతో పాటు, ఓటర్లకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకమైనదని, అర్హులైన ఎవరి ఓటు హక్కు కోల్పోకుండా పార్టీ ప్రతినిధులు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి, మాజీ టీఆర్ఎస్ పార్టీ నాయకుడు జింకల మల్లేష్, రాజు గౌడ్, నాగరాజు, మనోజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 13**...వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తార్నాకలో ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తిక చంద్రారెడ్డి ఆధ్వర్యంలో తార్నాక చౌరస్తాలోని గణపతి టెంపుల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంద ర్భంగా బండ కార్తిక చంద్రారెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితిని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. అందువల్ల సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణహితంగా పండుగను జరుపుకోవాలని సూచించారు.మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడం ద్వారా చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడుకోవచ్చన్నారు. భక్తి, సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తూనే పర్యావరణ పరిరక్షణను కూడా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని కోరారు. మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై ప్రజల్లో అవగాహన



కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమ ంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బండ శివారెడ్డి, తార్నాక డివిజన్ అధ్యక్షుడు కరు ణాకర్ సుబ్బారావు, వేణు యాదవ్, రామ్ వర్మ, ఆర్ఎస్ఎస్ గోపాల్, శ్రీనివాస్, సంపత్, వీరన్న, భూపాల్ రెడ్డి, శివారెడ్డి, దేవ, రాధాకృష్ణ, టెంపుల్ సాయి, కృష్ణ, చరణ్, సత్యారెడ్డి, రాజేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై మట్టి వినాయక విగ్రహాలను స్వీకరించారు. పర్యావరణాన్ని కాపాడుతూ భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకోవాలని నిర్వాహకులు కోరారు.

## ఆధ్యాత్మిక సేవలకు మరింత ప్రోత్సాహం

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 13** భక్తుల ఆధ్యాత్మిక సేవలకు మరింత ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో రాయికల్ పట్టణ హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్ తన సొంత నిధులతో ఆలయానికి భజన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. భజన కార్యక్రమాల ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక భావన, భక్తి, ఐక్యత మరింత పెంపొందుతుందని తెలిపారు. సొంత నిధులతో భజన సామాగ్రి అందించిన ఆలయ చైర్మన్‌ను ఆలయ అర్చకులు, పాలకవర్గ సభ్యులు, భక్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు భరత్ శర్మ, శ్రీ వీరాంజనేయ భజన మండలి అధ్యక్షుడు చెంగలి గంగాధర్,



ఆర్గనైజర్ అందె శంకర్, శ్రీరాముల లక్ష్మీనారాయణ, జోగ గంగారాజం, సదుల అశోక్, కల్లెడ ధర్మపురి, సామల్ల సతీష్, తన్నీరు వంశీ, వడ్లకొండ గంగాధర్, ఎలిగేటి రమేష్, సుతారి కిషన్, రాజేందర్, కాకర లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల ప్రతిష్ట..



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 13**

గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు పర్యావరణ పరిరక్షణ హితం కావాలని ఆకాంక్షిస్తూ జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఐలేని కృష్ణారెడ్డి మట్టి గణపతులను గ్రామంలో వితరణ చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రస్తుత కాలంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఎక్కువగా ఉపయోగించడం వల్ల చెరువులు, కుంటలు కలుషితమవుతున్నాయని దీనితో పరిసరాలు, పంట పొలాలు కలుషితమై ప్రజలకు అనారోగ్యాలను గురి చేస్తున్నాయని, దీనిని అరి కట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పర్యావరణ పరిరక్షణ చేపట్టాలని ఉద్దేశ్యంతో తాను ఈ కార్యక్రమం చేపట్టినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వాసరి రవి, ఆలయ కమిటీ చైర్మన్ కోల రాజు, వార్డు సభ్యులు విష్ణు, తిరుపతి రెడ్డి, నాయకులు బీమారెడ్డి, ఐలేని రాజు, ఏనుగంటి రాజు, సుకిత్, మల్లారెడ్డి, రాజేందర్, మహేందర్, బాలల సంక్షేమ సంఘం సభ్యులు మేదాంశ్ రెడ్డి, హిమాన్స్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ పేరుతో పట్టాదారు రైతుల భూములపై

# కాంగ్రెస్ భూదందా

**-నిజమైన హక్కుదారులను వెంటనే నిషేధిత జాబితా నుంచి తొలగించాలి**

**- జగిత్యాల తొలి జడ్పీ చైర్ పర్సన్ మాజీ దావ వసంత సురేష్**



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 13** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు పూర్తికావస్తుందని అమలు కాని అనాలోచిత హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు చేకూర్చాల్సిన లబ్ధి గురించి ప్రజల గొంతుకై ప్రశ్నించడం జరిగిందని అన్నారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి 22 ఏ నిషేధిత జాబితాలో పట్టాదారు రైతులను కూడా చేర్చారని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దోచుకోవడం దాచుకోవడం తప్ప ఏమీ తెలియదని అన్నారు. కాంగ్రె స్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని అన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి రైతుల భూమి మీద కన్ను పడిందని దీనికి వెనుక నుండి రేవంత్ రెడ్డి ప్రోత్సహిస్తున్నాడని అన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి 22ఏకొత్త భూధందాకు తెర లేపారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం కోటి ఎకరాల భూమిని 22ఏ జాబితా కింద చేర్చారు. ప్రభుత్వ నికి చెందిన భూములు, పేదలకు పంచిన భూములు, దేవాదాయ శాఖ భూములు, వక్ఫ్ భూములు వంటి వాటిని ప్రభుత్వం కాపాడాలని 22ఏ చట్టం చెప్తుందని అన్నారు. కానీ ఇక్కడ రేవంత్ రెడ్డి మొత్తం రెవెన్యూ నింపుకొని దానిని ఢిల్లీకి సంచులు మోసున్నాడు అని అన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో 16 వేల 5 ఎకరాలు పట్టా భూములను నిషేధిత భూమి కింద చేర్చడం జరిగింది అని అన్నారు. రేవంత్ రెడ్డి భూదందాకు తెరలేపి ఆఫీసులో చేతులు తడిపితే నిషేధిత భూమి కింద నుంచి తీసివేయడం జరుగుతుందని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల రైతులతో ఎందుకు చెలగాటం ఆడుతుందని అన్నారు. నిజంగా హక్కుదారులను పరిశీలించి వెంటనే నిషేధిత భూమి కింద నుంచి వారిని తీసివేయాలని డిమాండ్ చేశారు. గ్రామ గ్రామాన రైతులతో రెవెన్యూ సదస్సు నిర్వహించి ప్రభుత్వ భూముల పట్టా భూముల అని ఎంక్వయిరీ చేయాలని అన్నారు. చాలా మంది రైతులకు 22ఏ నిషేధిత భూమిలో తమ భూమి ఉందని తెలియదు అని అన్నారు. కొంతమంది రైతులు తుట్టికి పావు సేరు చొప్పున అమ్ముకుంటున్నారని అన్నారు. మీ రెవెన్యూ నింపుకోవడానికి తప్ప పేద ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేనిదే ఈ 22ఏ అని అన్నారు. 22 ఏ చట్టాన్ని ఒకసారి చదివి రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం కలగాలని కోరుకున్నారు. తెలంగాణలో 24 గంటల కరెంటు కోతాలతో రైతును కూడా సరిగ్గా నిద్ర కూడా పోవడం లేదు అని అన్నారు. ఎరువులను యాప్ లో పెట్టి రైతులు పొలం కాడ ఉండాలా ఫోన్ చూస్తూ ఉండాలా అని అన్నారు. కెసిఆర్ హయాంలో ఎరువులను ఫర్టిలైజర్ షాపు, సొసైటీ ఆధ్వర్యంలో ఇచ్చినప్పుడు మీకెందుకు సాధ్యమైతలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు సద్వినియోగం చేసుకోక పొలాలకు నీళ్లు ఇవ్వలేక రైతులను అరిగోసపెడుతున్నారని అన్నారు. ఎలినో ప్రభావం ఉంటదని శాస్త్రవేత్తలు ఆరు నెలల నుంచి కూడా హెచ్చరించిన ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు ఎందుకు తీసుకోలేదని అన్నారు. రైతులకు క్రాఫ్ హాలిడే ప్రకటించి ఎకరానికి 20వేల పరిహారం ఇస్తే రైతులకు నీళ్లు ఎరువులు కరెంటు ఇవ్వాల్సిన అవసరం ఉండేది కాదు కదా అని అన్నారు. ఒక పక్క కరువు మరోపక్క రేవంత్ రెడ్డి మూర్ఖపు ఆలోచనలు తెలంగాణకు పట్టిన శని అని అన్నారు. చంద్రబాబు డైరెక్షన్లో రేవంత్ రెడ్డి నడుస్తు మన నీళ్లన్నీ ఆంధ్రావాళ్లు తీసుకెళ్తున్నారని అన్నారు. నిజమైన పట్టా హక్కు దారులను నిషేధిత భూమిల నుండి తొలగించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ప్రతిపక్షం లేకుండా అసెంబ్లీ నడిపిన చరిత్ర లేదని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అడిగే ప్రశ్నలకు సమాధానాలు లేక బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ బర్కాం మల్లేష్, కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, జగిత్యాల పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, నాయకులు గోపి రాజి రెడ్డి, బత్తిని నాగరాజు, మహిపాల్ రెడ్డి, ప్రశాంత్ రావు, రమాపతి రావు, చాంద్ పాషా, సంతోష్ రావు, పడిగేల గంగారెడ్డి, సత్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్వాఫ్ట్ బాల్ పోటీలలో సత్తా చాటిన జగిత్యాల జిల్లా జట్టుకు



**వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 13** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్రస్థాయి 11వ స్వాఫ్ట్ బాల్ పోటీలలో జగిత్యాల జిల్లా జట్టు సత్తా చాటింది. ఉత్కంఠ భరితంగా సాగిన పోటీలలో అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించిన జగిత్యాల జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. పోటీలలో భాగంగా ఆదివారం హైదరాబాద్ జిల్లా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో జగిత్యాల జట్టు విజయం సాధించి తృతీయ స్థానాన్ని దక్కించుకుంది. క్రీడాకారులు సమన్వయంతో, పట్టుదలతో ఆడి జట్టు విజయానికి కృషి చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కొసగాన కొట్టు మనోహర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా క్రీడాకారుల ప్రతిభను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు.

**రాష్ట్రస్థాయి ఉత్తమ ప్లేయర్‌గా బండపల్లి జశ్వంత్**

ఇట్టి సందర్భంగా గోవిందరాం గ్రామానికి చెందిన బండపల్లి జశ్వంత్ తెలంగాణ రాష్ట్రస్థాయి స్వాఫ్ట్ బాల్ పోటీలలో ఉత్తమ ప్లేయర్‌గా ఎంపిక కావడం విశేషం. జశ్వంత్ తన అద్భుతమైన ఆటతీరుతో ప్రతిభను చాటుకుని ఈ ఘనతను సాధించడం పట్ల నిర్వాహకులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. బండపల్లి జశ్వంత్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలలో మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే చెన్ను వెంకటేష్, ప్రశాంత్, రాజేష్ విద్యార్థులను అభినందించారు. క్రీడాకారులకు నిరంతరం శిక్షణ అందిస్తూ వారి ప్రతిభను వెలికితీసిన వ్యాయామ ఉపాధ్యాయులు (పి ఈ టీ లు), కోచ్‌లు, క్రీడా సిబ్బందిని అభినందించారు. జగిత్యాల జిల్లా జట్టు సాధించిన ఈ విజయం జిల్లాలోని క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని, రాబోయే రోజుల్లో మరిన్ని రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలలో పాల్గొని జగిత్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## ఆయుధాలతో బెదిరించిన ఐదుగురు నిందితుల అరెస్ట్



**కీసర, వార్త మిర్రర్, సెప్టెంబర్ 13** : ఆయుధాలతో బెదిరించి దోపిడీకి పాల్పడిన ఐదుగురు నిందితుల అరెస్ట్ చేసే రిమాండ్ కు తరలించిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కారును కొనుగోలు చేస్తామని నమ్మించి బాధితులను ఫార్మ్‌హౌస్‌కు రప్పించి పిస్టల్, కత్తితో బెదిరించి నగదు, ఐఫోన్, రెండు ఖరీదైన వాచ్‌లు, మెర్సిడెస్ బెంజ్ కారు ను అపహరించారు. నిందితులనుంచి ఎయిర్ పిస్టల్, కత్తి, ఐఫోన్, క్యాషియో ,టిసునట్ వాచ్‌లు, వాహనాలు స్వాధీనం చేశారు.కేసు దర్యాప్తులో నిందితులైన చెప్యాల విద్యాప్రకాష్ రెడ్డి స్ అలియాస్ విద్య, అబ్రబోయిన దీక్షిత్, ధరావత్ రాహుల్, అన్నభీమోజు సాయి వినీత్, కొమ్మెరి రాకేష్ కలిసి ముందస్తు పథకం ప్రకారం బాధితులను మోసపూరితంగా ఒక నిర్మానుష్య ప్రదేశానికి రప్పించి, ఆయుధాలతో బెదిరించి దోపిడీకి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. బాధితుడు మొహమ్మద్ ఇబ్రహీం అలీ వద్ద ఉన్న మెర్సిడెస్ బెంజ్ కారు ను కొనుగోలు చేస్తామని నమ్మించి గత నెల 30న బాధితుడు అతని స్నేహితుడు మొహమ్మద్ రఫే హష్మీతో కలిసి కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని హోలీ మేరీ కాలేజ్ సమీపంలోని ఫార్మ్ హౌస్ వద్దకు రప్పించారు. బాధితులు అక్కడికి చేరుకున్న అనంతరం ఐదుగురు నిందితులు కలిసి వారిని పిస్టల్ ,కత్తితో బెదిరించి, ఇనుప రాడ్, ట్యూబ్ లైట్, కర్రతో దాడి చేసి, వారి వద్ద ఉన్న నగదు, ఐఫోన్, బంగారు గొలుసు, రెండు చేతి గడియారాలు కారును బలవంతంగా తీసుకెళ్లినట్లు దర్యాప్తులో తేలింది. అనంతరం నిందితులు బాధితులను తమ వాహనంలో ఎక్కించుకొని నాగారం ట్రాఫిక్ సిగ్నల్ వద్ద సుమారు అర్ధరాత్రి ఒంటి గంటలకు వదిలివేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.అంతటితో ఆగకుండా ఈనెల 11న న రాత్రి 8 గంటలకు చెప్యాల విద్యాప్రకాశ్ రెడ్డి బాధితుడికి ఫోన్ చేసి అతని మొబైల్ ఫోన్‌లో ఉన్న వ్యక్తిగత ఫో టోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించి లక్ష 50 వేల రూపాయలు డిమాండ్ చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**నిందితుల అరెస్ట్:**

దర్యాప్తు బృందం 13.09.2026న బోగారం క్రాస్ రోడ్స్ వద్ద ఏ1 నుండి ఏ5 వరకు ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని, పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి వేర్వేరుగా విచారించింది. విచారణలో ఏ1 నుండి ఏ5 వరకు నిందితులు నేరంలో తమ తమ పాత్రను వెల్లడించినట్లు దర్యాప్తులో తేలింది. వారి వెల్లడించిన సమాచారంతో ఆయుధాలు, మొబైల్ ఫోన్ మరియు చేతి గడియారాలు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి న్యాయపరమైన విధివిధానాలను పాటించి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం న్యాయస్థానం ముందు రిమాండ్‌కు తరలించారు.ప్రజలు వాహనాల కొనుగోలు, విక్రయాల విషయంలో పరిచయం లేని వ్యక్తులను పూర్తిగా నమ్మకుండా, వాహనం యొక్క యాజమాన్య వివరాలు, పత్రాలు లావాదేవీలను సక్రమంగా ధృవీకరించుకోవాలని కీసర పోలీసులు సూచిస్తున్నారు. వాహనం కొనుగోలు లేదా విక్రయాల పేరుతో నిర్మానుష్య ప్రదేశాలకు వెళ్లకుండా, అనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.ఎవరైనా ఆయుధాలు చూపించి బెదిరించినా, వ్యక్తిగత ఫోటోలు లేదా ఇతర సమాచారాన్ని సోషల్ మీడియాలో పెడతామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసినా, భయపడకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కీసర పోలీసులు అన్నారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. చక్రపాణి పర్యవేక్షణలో, కీసర ఎస్హెచ్ఓ ఎ. ఆంజనేయులు, బిక్కి రమేష్,బీ. నాగరాజు,వీ. వెంకట రెడ్డి, కె శ్రీనివాస్, కీసర పోలీస్ స్టేషన్, సిబ్బంది సహకారంతో కేసును చేదించారు .నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయడంతో పాటు, నేరానికి ఉపయోగించిన ఆయుధాలు, దోపిడీకి గురైన ఆస్తిలో కొంత భాగాన్ని స్వాధీనం చేసుకున్న కీసర పోలీసుల దర్యాప్తు బృందాన్ని అభినందించారు.

## ఏఐయూఈసీ జాతీయ వైస్ ప్రెసిడెంట్ గా ఓయూ ఖదీర్ ఖాన్



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబరు 13 :** ఏఐయూఈసీ జాతీయ వైస్‌ప్రెసిడెంట్ గా ఖదీరాఖాన్ ఎంపిక య్యారు. ఈ మేరకు హైదరాబాద్ ఉస్మా నియావర్సిటీలో మూడు రోజుల పాటు జరిగిన ఆల్ ఇండియా యూని వర్సిటీస్ ఉద్యోగుల కాన్ఫడరేషన్ కదిరి ఖాన్ పేరును ప్రకటించారు. ఈ సదస్సులో ఉస్మానియా వర్సిటీ - ఎన్జీవోస్ ప్రెసిడెంట్' అబ్దుల్ ఖదీంఖాన్, జాతీయ వైస్లెప్రెసిడెంట్గా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్గా ఎంపికైన ఖదీరాఖానన్ ను కేయూ ఎన్జీవోఎస్ అధ్యక్షకార్యదర్శులు బూర నవీన్, వల్లా తిరుపతి, కోశాధికారి తాటి దామోదర్, కార్యదర్శులు సతీశ్బాబు, ప్రభాకర్, మహ్మద్ యూనస్, కృష్ణవేణిలు శాలువా, పుష్పగుచ్ఛం అందచేసి ఘనంగా సన్మానించారు. తెలం గాణ నుంచి ఖదీరా ఖాన్కు జాతీయ కమిటీ వైస్ ప్రెసిడెంట్గా నియమిం చినందుకు జాతీయ కార్యవర్గ కృతజ్ఞతలు ప్రకటించారు.

## చట్ట సభల్లో యాదవులకు, బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి...

**- యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ డిమాండ్...**



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 13** చట్ట సభల్లో యాదవులకు, బిసిలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ డిమాండ్ చేసారు. ఆదివారం రాయికల్ మండల కేంద్రంలో పట్టణ యాదవ సంఘ వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాజ్యాంగ సవరణ ద్వారా యస్.సి, యస్టీలకు చట్ట సభల్లో రిజర్వేషన్ లు కల్పించినట్లుగానే యాదవులకు, బిసిలకు రిజర్వేషన్ లు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. రాజ్యాధికారం ద్వారానే బిసిల, యాదవుల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. దేశరక్షణ, జాతీయ భావన కలిగి ఉండాలని, ఇవి బాగున్నప్పుడే మిగతావన్ని కాపాడుతాయని అన్నారు. దేశం, ధర్మం బాగాలేనప్పుడు ఏ కులం ఎవరిని కాపాడలేవని అన్నారు. అలాగే యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు, యాదవ ఉద్యోగులకు కూడా పదోన్నతులలో రిజర్వేషన్ లు కల్పిం చాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాశవేని రాజేష్ యాదవ్, గన్నవేణి మహేష్ యాదవ్, కాశవేని హర్షిత్ యాదవ్, జక్కుల రాజేష్ యాదవ్, ఎల్లంల తిరుపతి యాదవ్, ఆసరి బన్ని యాదవ్, దానవేణి మహిపాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించిన ఓయూ ట్రాఫిక్ పోలీస్అధికారులు



**సికింద్రాబాద్, వార్త మిర్రర్, సెప్టెంబర్ 13** వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణతో పాటు ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాన్ని హబ్సిగూడ జంక్షన్‌లో నిర్వహించారు. సికింద్రాబాద్ జోన్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించే వాహనదారులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని కోరారు. అదే సమయంలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసు శాఖకు సహకరించాలని, రహదారులపై క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు రహదారి భద్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధా న్యం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓయూ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.